# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 143 ఆదివారం 23 - 06 - 2024 పేజీలు : 08 వెల : 5


# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ





- శంషాబాద్ సమీపంలో సకల వసతులతో మెడికల్ హబ్
- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలకు ప్రశంసలు
- 24వ వార్షికోత్సవంలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక్కడ అత్యంత అధునాతన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిని కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం మెడికల్ టూరిజం ప్రతిపాదన ఉందన్నారు. సీఎం హోదాలో తాను నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనను కుటుంబ సభ్యులు కార్యరూపంలో పెట్టారని చెప్పారు. క్యాన్సర్ ను అరికట్టాలనేది గొప్ప ఆలోచన అని అన్నారు. భవిష్యత్ లోనూ బసవతారకంకు తోడుంటామని చెప్పారు. ఆస్పత్రి విస్తరణకు సహకరిస్తామని చెప్పారు. నిత్యం ఎంతో మందికి ఆస్పత్రి సేవలందిస్తుందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు పక్కన భూమి తీసుకుని మెడికల్ హబ్‌గా పెద్ద ఆస్పత్రులు కట్టిస్తామని తెలిపారు. హైదరాబాద్ కు వస్తే జబ్బు నయమౌతుందనేలా చేస్తామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడుతాయని తెలిపారు. 24వ వార్షికోత్సవానికి బాలకృష్ణ ఆహ్వానించారని 30 వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బసవతారకం ఆసుపత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని సీఎం

2 లో

## తెలంగాణ ప్రయోజనాలు

# దెబ్బతీస్తున్న ప్రభుత్వం



- బొగ్గు గనుల వేలంలో పాల్గొనడమే నిదర్శనం
- కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలన్న కెటిఆర్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్, బిజెపిలు తోడుదొంగలని, సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్దాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్దాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ తమదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు గనుల అమ్మకాన్ని

2 లో

## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో

# రేవంత్ ప్రభుత్వం విఫలం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** గ్రూప్స్ అభ్యర్థుల, నిరుద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం బహిరంగ లేఖరాశారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగులకు క్యాబినెట్ సమావేశంలో న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుంటారని ఎదురుచూశామని అన్నారు. గ్రూప్ అభ్యర్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండా క్యాబినెట్ సమావేశం ముగించారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామని మాట ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికే ఆరు నెలలు దాటిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలను ఇచ్చారు తప్ప కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మిమ్మల్ని నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రోడ్డున పడి అర్తనాదాలు చేయాల్సిన పరిస్థితికి తెచ్చారని చెప్పారు. గ్రూప్ 1, డిఎస్సీ తదితర ఉద్యోగాల కోసం చేపట్టిన నియామక ప్రక్రియ కూడా ఉద్యోగార్థులకు చాలా ఇబ్బంది

2 లో

## సైబరాబాద్‌లో 27మంది

# ఎస్ఐల బదిలీ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న 27 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ ఎస్ఐ జి.మనియామ్ కేపీహెచ్‌బీకి, కేపీహెచ్‌బీ ఎస్ఐ కె.సత్యనారాయణ మైలార్‌దేవుపల్లికి, అత్తాపూర్ ఎస్ఐ కె.నాగరాజు రాయదుర్గం ట్రాఫిక్‌కు, బాలానగర్ ఎస్ఐ అశోక్ లిగెపల్లి అత్తాపూర్‌కు, రాజేంద్రనగర్ ఎస్ఐ పి.రవికిరణ్ ఎస్‌వోటీ బాలానగర్ జోన్‌కు, ఆర్‌జీఐఏ ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్న టి.వెంకటేశ్వరావును మాదాపూర్ ట్రాఫిక్‌కు, సీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తున్న ఆర్.మౌనికను పేట్‌బషీరాబాద్ పీఎస్?కు, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఎస్ఐ జి.శశిధర్‌ను ఐటీసెల్ సీపీఏ సైబరాబాద్‌కు, ఐటీ సెట్ సైబరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న సయ్యద్ నజీర్ మియాన్‌ను కేపీహెచ్‌బీకి బదిలీ అయ్యారు.

## మాదాపూర్‌లో భారీగా

# డ్రగ్స్ పట్టివేత



**మాదాపూర్, తెలంగాణ ముచ్చట్లు :** పోలీసులు ఎన్ని చర్యలు తీసకుంటున్నా కేటుగాళ్లు మాత్రం డ్రగ్స్‌ను పలు కొత్త దారుల్లో నగరానికి తీసుకొస్తున్నారు. పోలీసుల కళ్లు గప్పి వ్యాపారస్తులకు అంటగడుతున్నారు. తాజాగా..

2 లో

## నా విజయం పార్టీ

# కార్యకర్తలు, ప్రజలకు అంకితం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా రెండోసారి సాధించిన విజయాన్ని పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అంకితం చేస్తున్నానని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా కార్యకర్తలు అంకితభావంతో తన గెలుపునకు పని చేశారని, ప్రజలు కూడా అదేస్ఫూర్తితో తనకు ఓట్లేసి గెలిపించారన్నారు. శుక్రవారం రాత్రి బర్కత్‌పురలోని నగర పార్టీ కార్యాలయంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత

2 లో

## తెలంగాణ అభివృద్ధిని

# 'కాళేశ్వరం' చావు దెబ్బతీసింది



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** 'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిని చావు దెబ్బతీసింది. సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు జుడీషియల్ కమిషన్‌కు ఉన్నాయి. మొత్తం ప్రాజెక్టుపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలి. తప్పుల

2 లో

# నీట్ పరీక్ష రద్దు చేయండి

## కిషన్ రెడ్డి ఇంటిముందు విద్యార్థి సంఘాల ఆందోళన

హైదరాబాద్,జూన్22 :నీట్ పరీక్ష రద్దు చేయాలంటూ హైదరాబాద్ కాచిగూడలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటి ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి ఇంటిని విద్యార్థిసంఘాల నేతలు ముట్టడించారు. జాతీయస్థాయి వైద్యవిద్య ప్రవేశపరీక్షలో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ.. నీట్ ఛైర్మన్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళన చేస్తున్న బల్మూరి వెంకట్ సహా విద్యార్థిసంఘాల నాయకులను నల్లకుంట ఠాణాకు తరలించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 -06- 2024


# సంపాదకీయం

## రాజకీయ అగ్నిపథ్ పథకంపై చర్చించాలి !

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నిపథ్ పథకాన్ని రద్దుచేస్తామని ప్రకటించింది. అయితే అధికారంలోకి రాకున్నా ఇప్పుడు అతిపెద్ద పార్టీగా విపక్ష పార్టీ దీని రద్దు కోసం పోరాడుతామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో అగ్నిపథ్ పథకం రద్దు చేసి మిలిటరీలో యథావిధిగా రిక్రూట్‌మెంట్లు చేపట్టాల్సి ఉంది. ఇందుకు ప్రధాని మోడీయే ముందుగా చొరవ తీసుకోవాలి. అగ్నిపథ్ పథకాన్ని ఓ పెద్ద సంస్కరణగా ప్రధాని మోడీ అభివర్ణిస్తూ వచ్చారు. సంస్కరణలు భవిష్యత్‌లో మంచి ఫలితాలు ఇస్తాయని, కనుక వీటి వెనక ఆందోళనలకు వెరవాల్సిన అసవరం లేదని చెప్పుకొచ్చారు. అయితే ఇది ఏకపక్ష నిర్ణయమని అందరికీ తెలుసు. సంస్కరణలు తిండి పెట్టాలే తప్ప పస్తులుండేలా.. నిరుద్యోగాన్ని పెంచేలా..రోడ్డున పడేసేలా ఉండరాదు. నిజానికి దేశంలో రాజకీయ రిజర్వేషన్లు రావాలి. ఒక్కరు ఒక్కసారి మాత్రమే పదవి పొందేలా..అదికూడా దేశం కోసం ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేసేలా చేయాలి. రాజీకాయలను లాభసాటిగా మార్చి.. పదవులను పట్టుకుని వేలాడుతున్న వారు తమకు అనుకూలంగా చట్టాలు చేస్తూ పోతుంటే దేశం ఏమవు తుందో ఏనాడూ ఆలోచించడం లేదు. నిజానికి ఏటా రాజకీయ పదవుల కారణంగా ఎంత ఖర్చవుతుందో లెక్క తీయాలి. పెన్షన్లకు ఎంత ఇస్తున్నారో లెక్క తీయాలి. ఈ దుబారాను అరికట్ట గలిగితే దేశం తప్పకుండా బాగుపడు తుంది. ఆజాదీకా అమృత్ మహోత్సవాలు ఏటా జరుపుకోవచ్చు. దేశంలో ప్రజల ఆందోళనలు అర్థం చేసుకోకుండా పాలన సాగిస్తున్నంత కాలం దేశం ఎప్పటికీ కుదురు కోదు. ఓ వైపు అన్నమో రామచంద్రా అని ప్రజలు అల్లాడు తున్నా..ఆందోళను చేస్తున్నా ..నిరుద్యోగం పెరుగుతున్నా..నాలుగేళ్ల పేరుతో సైన్యంలో ఉద్యోగాలు కల్పిస్తే..వారికి దేశం మీద ఏపాటి భక్తి ఉంటుందో గమనించాలి. ప్రైవేట్ రంగం కూడా ఇదే విధానం అవలంబిస్తే దేశం ఏమవుతుందో ఊహించారా అన్నది మోడీ చెప్పాలి. అడుగ డుగునా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. దేశవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నా.. అన్నింటినీ తోసిరాజని 'అగ్నిపథ్'పై మోదీ ప్రభుత్వం అడుగు ముందుకే అన్న తీరుగా సాగుతున్న వైనం సరికాదు. ప్రభుత్వం ఇప్పుడు బిజెపిది కాదు. ఎన్‌డిఎది అని గుర్తించి, గతంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించాలి. సాగుచట్టాల విషయంలోనూ ఇదే విధానం ప్రకటించారు. మోడీ తన పాలనలో మంచి అంటున్న ఏ విషయంలో అయినా చర్చించరు. ఎలా మంచి జరుగుతుందో చెప్పరు. కనీసం తోటి మంత్రులతో అయినా చర్చిస్తారా అంటే చర్చించరు. పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోరు. సాగుచట్టాల విషయంలోనూ ఇదే జరిగింది. జిఎస్టీ విషయంలోనూ ఇదే జరిగింది. నోట్ల రద్దు విషయం లోనూ ఇదే జరిగింది. లాక్‌డౌన్ విషయంలోనూ ఇదే జరిగింది. ఎందుకు..ఎలా అన్నదానికి సమాధానం దొరకదు. ఇలా ప్రభుత్వమే కాంట్రాక్ట్ విధానం అవలంబిస్తే ఇక ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించిన వారం అవుతామే తప్ప మరోటి కాదు. ఈ ప్రమాదాన్ని ప్రధాని గుర్తించడం లేదు. నాలుగేళ్ల పదవీకాలాన్ని ఎంపిలకు, ఎమ్మెల్యేలకు కూడా ప్రవేశ పెట్టి ఉంటే బాగుండేది. ఇలాంటి నిర్ణయాలపై ఇప్పుడు ఎన్‌డిఎ పునరాలోచన చేయాలి. 40 ఏళ్ల జీవితాన్ని నాలుగేళ్లలో ముగించండి అన్న మోడీ .. రాజకీయంగా కూడా నాలుగేళ్ల పరిమితులు పెడితే బాగుంటుంది. రాజకీయంగా ఎవరు కూడా నాలుగేళ్లకు మించి పదవిలో ఉండకుండా చట్టం చేయాలి. ఒక్కరు ఒకే దఫా పదవిలో ఉండాలి. ఎమ్మెల్యే కావచ్చు..ఎంపి కావచ్చు.. లేదా ప్రధాని కావచ్చు.. ఇలా చేసి ప్రయోగాత్మకంగా అవంబించాలి. అలాగే ప్రజాప్రతినిధుల పెన్షన్ ఎత్తేయాలి. వారికి ఇతరత్రా ఇస్తున్న అలవెన్సులు రద్దు చేయాలి. దేశం కోసం ప్రతి ఒక్కరూ ఓ నాలుగేళ్ల పాటు రాజకీయ అవకాశం పొందేలా చేయాలి. అప్పుడు దేశం కూడా బాగు పడుతుంది. అప్పుడు వారసత్వ రాజకీయాలను కూడా నిర్మూలించవచ్చు. రాజకీయాల్లో వారసత్వాలకు అవకాశం లేకుండా కూడా నిర్దేశించాలి. ఇదే పెద్ద సంస్కరణ కాగలదు. ఇది దేశ భవిష్యత్‌కు పునాది కాగలదు. రాజకీయంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాలుగేళ్ల పాటు ఎవరైనా సేవ చేసేలా రాజ్యాంగాన్ని సవరించాలి. పదవులను పట్టుకుని ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా వరుసగా నిలబడే విధానం పోవాలి. అప్పుడే అతిపెద్ద సంస్కరణ కాగలదు. మోడీ కూడా ఇలా పాటించి వుంటే అగ్నిఫత్ పథకంపై విమర్శలు వచ్చేవి కావు. అప్పుడు మోడీ సంస్కరణలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. ఇదే తరహాలో ఇప్పుడు రాష్ట్రపతి,ప్రధాని,మంత్రులు మొదలు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు కూడా ఎన్నికల సంఘం ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలి. పదవులను కుదించాలి. సాధారణ పౌరుడుగా ఉన్న వారెవరైనా వయోపరిమితి మేరకు ఎంపిగా,ఎమ్మెల్యేగా ఒక్కసారి మాత్రమే ..అదికూడా నాలుగేళ్లు మాత్రమే పదవిలో కొనసాగేలా అగ్నిపథ్ పథకాన్ని తీసుకునిరావాలి. అప్పుడే సంస్కరణలకు అర్థం ఉంటుంది. దేశ పురోభివృద్ధికి ఇది పునాది కాగలదు. దేశంలో అవినీతి తగ్గగలదు. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు రావచ్చు. ఎందరో త్యాగధనులు తమ ఆస్తిపాస్తులును అమ్ముకుని, త్యాగం చేసి దేశం కోసం పోరాడి స్వరాజ్యం తెచ్చారు. కానీ తరవాతి కాలంలో వచ్చిన వారు తమకు అనుకూలంగా చట్టాలు చేస్తూ పోతున్నారు. ప్రజలు పాలకులు కాళ్లూ వేళ్లు పట్టుకునేలా చేస్తున్నారు.

# గతంలో ఎప్పుడూ 2 లక్షల రుణమాఫీ చేయలే

### - సిఎం రేవంత్ రెడ్డిది సాహసోపేత నిర్ణయం
### - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందన



నల్లగొండ,తెలంగాణ ముచ్చట్లు : ఏకబిగిన రెండు లక్షల రుణమాఫీ గతంలో ఎవరు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన రుణమాఫీ వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ దేశంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజర్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సంబంధించిన ఏ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం రాజీపడదని, రైతు భరోసా ఏ విధంగా చేయానే దానిపై ప్రభుత్వం కమిటీ వేసిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ అందుకుంటున్న రైతులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా.. జిల్లాలో ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ పథకం అందడం లేదని, ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులతో సమీక్ష నిర్వహించి పూర్తిస్థాయిలో తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వం

ఎల్లప్పుడూ వ్యతిరేకించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక త్తటెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపారు. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ ప్రారంభించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ.. గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. కానీ రేవంత్ పేర్కొన్న ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాక్లి, జెన, బెల్లోర గనులను దక్కించుకున్న విషయం మర్చిపోవద్దని హితవు పలికారు. తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి అందిస్తున్న సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని వెల్లడించారు. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, మీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు, మీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.

# మాదాపూర్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

మాదాపూర్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కి డ్రగ్స్ తీసుకొస్తున్న సాయి చరణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌ని చిన్న చిన్న ప్యాకెట్లలోకి మార్చి ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్స్ ద్వారా నిందితుడు సాయి చరణ్ సరఫరా చేస్తున్నాడని పోలీసులు చెప్పారు. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చే ట్రావెల్స్ బస్సు డ్రైవర్ ద్వారా డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.నలుగురు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వ్యాపారవేత్తలతో పాటు ప్రధాన నిందితుడు సాయిచరణ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారవేత్తలు మాలిక్ లోకేష్, సందీప్ రెడ్డి,రాహుల్ ,సుబ్రహ్మణ్యంలను నార్కో టిక్ బ్యూరో అధికారులు అరెస్ట్ చేశారు. గతంలోనూ డ్రగ్స్ కేసులో సాయిచరణ్‌ను డ్రగ్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు పట్టుకున్నారు.. 50 మంది వ్యాపారవేత్తలకు నిందితుడు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్, నెల్లూరు, విజయవాడ రాజమండ్రి, వైజాగ్‌లో ఉన్న వ్యాపారవేత్తలకు డ్రగ్ సరఫరా చేస్తున్నారని అన్నారు. రాజేశ్వరి ట్రావెల్స్ , జీవీఆర్, స్టార్ట్, చెర్రీ ట్రావెల్స్ ద్వారా డ్రగ్స్ రవాణా చేస్తుడని పోలీసులు వివరించారు. మాదాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నీట్ పరీక్ష రద్దు చేయండి

## కిషన్ రెడ్డి ఇంటిముందు విద్యార్థి సంఘాల ఆందోళన

హైదరాబాద్,జూన్22:నీట్ పరీక్ష రద్దు చేయాలంటూ హైదరాబాద్ కాచిగూడలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటి ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి ఇంటిని విద్యార్థిసంఘాల నేతలు ముట్టడించారు. జాతీయస్థాయి వైద్యవిద్య ప్రవేశపరీక్షలో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ.. నీట్ ఛైర్మన్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళన చేస్తున్న బల్మూరి వెంకట్ సహా విద్యార్థిసంఘాల నాయకులను నల్లకుంట ఠాణాకు తరలించారు. ఇప్పటికైనా కేందప్రభుత్వం తక్షణం స్పందించి నీట్‌పై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ అభివృద్ధిని
# 'కాళేశ్వరం' చావు దెబ్బతీసింది

తడక డిజైన్లకు ఎలా అనుమతిచ్చారు. ఇరిగేషన్ అంటేనే మాఫియాగా మారింది' అని పలువురు వక్తలు ఆరోపించారు. 'జుడీషియల్ కమిషన్‌లను బెదిరించే కేసీఆర్ భూస్వామ్య రాచరిక విధానాలను ఖండించండి, మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపించండి' అంటూ తెలంగాణ జలసాధన సమితి, తెలంగాణ రైతుసంక్షేమ సమితిల ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.

# నా విజయం పార్టీ కార్యకర్తలు, ప్రజలకు అంకితం

తొలిసారిగా కార్యాలయానికి రావడంతో మహిళా కార్యకర్తలు మంగళ హారతులతోకిషన్‌రెడ్డికి స్వాగతంపలికారు. అనంతరం ఆయన మాట్లాడు తూ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. అంబర్‌పేట నియోజకవర్గం ప్రజలు మరొకసారి మెజార్టీ అందించి విజయంలోప్రధానపాత్ర పోషించారన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, ప్రేమ్‌సింగ్ రాథోడ్, మాజీమంత్రి కృష్ణయాదవ్, పలువురు బీజేపీ నాయకలు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం

కరంగా మారిందన్నారు. కనీసం వారు చేస్తున్న విజ్ఞప్తిని వినే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేకపోవడం శోచనీయమన్నారు. మెయిన్స్‌కు 1 : 50 నిష్పత్తిలో కాకుండా, 1 : 100 నిష్పత్తిలో అభ్యర్థులను అనుమతించాలని కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో 1:15 గా పేర్కొన్నప్పటికీ, అభ్యర్థుల కోరిక మేరకు 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కి ఎంపిక చేశారని గుర్తుచేశారు. గ్రూప్ 2కు రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్ 3కి మూడు వేల ఉద్యోగాలు అదనంగా కలుపుతామని రేవంత్ మాట ఇచ్చారని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల మధ్య కాలవ్యవధి చాలా తక్కువ ఉండడం వల్ల అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉద్యోగ నియామకాల పరీక్షల తేదీల మధ్య ఎక్కువ వ్యవధి ఉండేలా షెడ్యూల్ సవరించాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

రేవంత్‌రెడ్డి అన్నారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రిని నిర్మించారని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పని చేస్తే సరిపోదు. తెలంగాణ రాష్ట్ర నేతలు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందే. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి.. ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాం అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. అందులో బసవతారకం ఆసుపత్రికి తప్పకుండా స్థానం ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచంలోని ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచనలో ఏర్పాటైన ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవ చేయడం ఆనందదాయకమని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసిపేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు వైద్యసేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడం చూసి స్వర్గం నుంచి మనల్ని ఆశీర్వదిస్తానన్నారు. నిరుపేదలకు క్యాన్సర్ వ్యాధిని నయం చేసేందుకు వైద్యరంగంలో విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం అందించాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీపడే అవకాశం వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్టీఆర్‌కు రాజకీయాలు, సంక్షేమం వారసత్వంగా వచ్చాయి. రెండు కిలోల బియ్యంతో బసవతారకం ఆస్పత్రిని నిర్మించి పేదలకు అండగా నిలిచారని ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ మొదటి తరం అయితే, రెండో తరం చంద్రబాబు, బాలకృష్ణ అని, మూడో తరం లోకేష్, భరత్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తు న్నట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు భార్య, బాలకృష్ణ తల్లి బసవతారకం క్యాన్సర్‌తో మరణించారు. ఆ సమయంలో క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేదు. దీంతో కేన్సర్ బారిన పడిన పేదలు వైద్యం చేయించుకోలేకపోతున్నారు. అందుకే పేదలకు వైద్య సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ఈ బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించారు. డొనేషన్‌తో నడిచే ఈ ఆసుపత్రిలో పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుంది. అందుకే అన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్యాన్సర్ రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు. క్యాన్సర్ మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోందని బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆసుపత్రి సేవల విస్తరణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి సహకారం కోరగానే అంగీకరించారని చెప్పారు. దాతల సహకారంతోఆసుపత్రిఈస్థాయికి చేరుకుందనితెలిపారు. సేవలను మరింత విస్తరించాల న్నారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, డా.నోరి దత్తాత్రేయుడు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# చిత్రపురి కాలనీలో వీధికుక్కల దాడి


## ప్రాణాలతో బయటపడ్డ మహిళ

హైదరాబాద్,జూన్22తెలంగాణ ముచ్చట్లు : గరంలో మరోమారు వీధికుక్కలు దాడికి దిగాయి. వీధి కుక్కల గుంపు నడుచుకుంటూ వెళ్తోన్న ఓ మహిళపై దాడికి దిగిన ఘటన స్థానికులను భయాందోళనకు గురి చేసింది. వాటి దాడి నుంచి ఆ మహిళ అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్రపురి కాలనీలో ఈ ఘటన జరిగింది. చిత్రపురి కాలనీలో నడుచుకుంటూ వెళ్తోన్న మహిళపై వీధికుక్కలు దాడికి యత్నించాయి. చుట్టుముట్టిన వీధి శునకాల బారి నుంచి తప్పించుకునేందుకు ఆ మహిళ గట్టిగా కేకలు వేసింది. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో కిందపడిపోయినా.. కుక్కలను అదిలించే ప్రయత్నం చేసింది. ఇంతలో ఓ ద్విచక్రవాహనదారుడు, కారు రావడంతో కుక్కలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. ఈ దృశ్యాలన్నీ సమీపంలోని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. బాధిత మహిళ భర్త ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి.. ఊర కుక్కలకు ఇంటి బయట అన్నం పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. 'ఇంటి ముందు కుక్కలకు అన్నం పెడితే నా భార్యకు ఎదురైన పరిస్థితే మీకు కూడా రావొచ్చు' అంటూ పోస్టు చేసిన వీడియో వైరల్‌గా మారింది.

# బిజెపిలో అధ్యక్షపదవిపై పోటాపోటీ

## - రాజాసింగ్ వీడియోతో పార్టీలో కలకలం

## - అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న రఘునందన్



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి నియామకంపై బిజెపిలో కలకలం రేగుతోంది. ఓ వైపు ఢిల్లీలో కొందరు పైరవీలు చేస్తుండగా, తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో కలకలం రేపింది. ఈ క్రమంలో అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. 'పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తప్పకుండా పాటిస్తాను. కండువా కప్పుకున్న రోజు నుంచే నేను పార్టీ కార్యకర్తను. కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదు అనేది ఏమి లేదు. హిమంత బిశ్వశర్మకు సీఎం పదవే వచ్చింది. క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా అభిప్రాయాలు చెప్పవచ్చని అన్నారు ఈ క్రమంలోనే రాజాసింగ్ తన అభిప్రాయం చెప్పారు' అని అన్నారు.తెలంగాణ రాజకీయాలపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన అధికారులు అంతా కేసీఆర్ పేరే చెబుతున్నారని అన్నారు. అన్ని వేళు కేసీఆర్‌వైపే చూపిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర బీజేపీలో గ్రూపుల లొల్లి కొనసాగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవికోసం పలువురు లీడర్లు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లి అగ్రనేతలను కలిసి ఆశీస్సులు పొందుతున్నారు. మరికొందరు ఆర్ఎస్ఎస్ ద్వారా ప్రయత్నాలను ప్రారంభించారు. ఈ తరుణంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్లు సంచలనం రేకెత్తించాయి. ఆయన విడుదల చేసిన వీడియో హాట్ టాపిక్ గా మారింది. పరోక్షంగా ఎవరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వొద్దో ఈ వీడియోలో చెప్పేశారు. గత కాలంగా బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో రాజాసింగ్ కు గ్యాప్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. గతంలో బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రెగ్యులర్ గా నాంపల్లి ఆఫీసుకు వచ్చి ప్రెస్ మీట్లు పెట్టిన రాజాసింగ్ ఇప్పుడు ఆఫీసు రావడం లేదు. గోషామహల్ ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ కు పార్టీ ఫ్లోర్ లీడర్ పదవిని ఇస్తారనే చర్చకూడా సాగింది. అయితే రకరకాల కారణాలతో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఫ్లోర్ లీడర్ పోస్టు అప్పగించారు. దీంతో ఆయన అలకబూనారని తెలుస్తోంది. తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. హైదరాబాద్ ఎంపీగా అభ్యర్థిగా కొంపెల్ల మాధవీలతను ప్రకటించిన నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్లు కలకలం రేపాయి. ఇటీవల హైదరాబాద్ లో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల సన్మానం కోసం నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ' సభకు కూడా రాజాసింగ్ హాజరు కాలేదు. మరుసటి రోజు (నిన్న) ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక ఎలా ఉండాలో చెప్పారు. ఈ వీడియో సందేశం చూసిన వారికి ఎవరిని నియమించవద్దో డైరెక్టుగానే చెప్పినట్టు అర్థమవుతోంది. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్నదెవరు? ఎవరు పరోక్షంగా రాజాసింగ్ తో చెప్పించారనేది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవి రేసులో ఐదుగురు నేతలున్నారు. ఎవరిక వారుగా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నిజామాబాద్ ఎంపీ అరవింద్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. రాజాసింగ్ కామెంట్ చేసినట్టు చూసుకుంటే వీరిలో ఈటల రాజేందర్ వామపక్ష భావాలున్న నాయకుడు. బీఆర్ఎస్ లో కొనసాగి బీజేపీలోకి మారారు. డీకే అరుణ గతంలో కాంగ్రెస్ లో మంత్రిగానే విధులు నిర్వర్తించారు. రఘునందన్ రావు కూడా గతంలో బీఆర్ఎస్ లో చాలా కాలంపాటు పనిచేశారు. కేసీఆర్ కు సన్నిహితుడిగా కూడా కొనసాగారు. ఇక మిగిలింది. రాంచందర్ రావు, నిజామాబాద్ ఎంపీ అరవింద్. వీళ్లిద్దరిలో రాంచందర్ రావు పూర్తి ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన లీడర్. మొదటి నుంచి బీజేపీలోనే కొనసాగుతున్నారు. మరో నాయకుడు ధర్మపురి అర్వింద్ ఆయన రాజకీయ జీవితం బీజేపీలోనే ప్రారంభమైంది. రాజాసింగ్ చెప్పిన రెండో స్వభావం దూకుడు అరవింద్ కు ఉంది. రాజాసింగ్ పరోక్షంగా అర్వింద్ కు మద్దతు ఇచ్చారా..? లేదా రాంచందర్ రావును సపోర్ట్ చేస్తున్నారా..? అన్న చర్చనడుస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా దేశం, ధర్మం పట్ల అవగాహన ఉన్నవారిని నియమించాలని రాజాసింగ్ కోరారు. పార్టీలో అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత అధ్యక్షుడి ఎంపిక జరగాలని, 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలంటూ ఓ వీడియో విడుదల చేశారు. రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందని.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమంటూనే దూకుడుగా వ్యవహరించే వ్యక్తికే పగ్గాలు అప్పగించాలనే మరో సూచన చేశారు.

# అనర్హులు కార్డులు ఉంటే వాపస్ చేయాలి

## - అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## - మంత్రి పొంగులేటి స్పష్టీకరణ



ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : అక్రమంగా, అర్హత లేకున్నా రేషన్ కార్డ్ కలిగివుంటే సరెండర్ చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనర్హులు కార్డుఉల పొందితే అర్హులకు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. అనర్హులైన వారు తప్పుకుంటే మంచిదన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా ప్రభుత్వం ధనుకులకి కాదు బీదవారి ప్రభుత్వమని, ప్రజలకి అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఎవరైనా అధికారులు ఎక్కువ చేస్తే నా పాలనలో ట్రాన్స్ఫర్లు ఉండవు డైరెక్ట్గా రిమూవ్ చేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకి ఎంత బాధ ఉంటే మీ మీద కంప్లైంట్ చేస్తారు అది అర్థం చేసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అని ఆయన అన్నారు. ప్రజాసమస్యలు పట్టించుకోలేని వారిని ప్రభుత్వ ఉపేక్షించబోదని హెచ్చరించారు. అధికారులంతా సక్రమంగా పనిచేయాలని, కబ్జాకు గురైన వాటన్నిటిని బయటకు తీసి పేదోడికి అప్పజెప్పాలని ఆయన సూచించారు. ఇకనైనా ప్రతిపక్షాలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని పొంగులేటి తెలిపారు. మూడేళ్లలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం.. త్వరలోనే రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. రూ.31వేల కోట్లతో రైతుల రుణాలను మాఫీ చేయనున్నామని పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని చెప్పారు.

# గంగుల కూడా కాంగ్రెస్‌లో చేరుతారు

## - మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి లీక్ - శ్రీధర్‌బాబుతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భేటీ - చేరికలపై జోరుగా సాగుతున్న ఊహాగానాలు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : అధికార పార్టీలో చేరికలు మొదలు కావడంతో ఇప్పుడు ఎవరెవరు చేరుతారా అన్న వార్తలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. వచ్చే నెల 2వ తేదీన రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఉంటుందని.. ఈ సారి విస్తరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభిస్తుందని అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్ చాట్ చేశారు. త్వరలోనే రైతు రుణమాఫీ చేయబోతున్నామని, మాజీ మంత్రి హరీశ్ రావు తన రాజీనామా పత్రాన్ని రెడీ చేసుకోవాలని సూచించారు. ఒకే సారి 31 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేయబోతున్నామని అన్నారు. 2014 నుండి 2023 వరకు బిఆర్ఎస్ సర్కార్ ఎంత రుణమాఫీ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డితో పాటు మరికొంత మంది కూడా చేరుతారని అంటున్నారు. అయితే జీవన్ రెడ్డితో పాటు కొంతమంది నిజామాబాద్ నాయకులు ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. పార్టీ మారారని చెప్పి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు.పోచారం శ్రీనివాస రెడ్డి, లక్ష్మి పుత్రుడు కాదు లంక పుత్రుడని విర్శించారు.పోచారం గురించి, అతని కుటుంబ సభ్యుల గురించి దండుపాళ్యం ముఠా అంటూ మాట్లాడిన రేవంత్ ఇప్పుడు సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నాడని మండిపడ్డారు. ఈ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన ఆశన్నగారి జీవన్ రెడ్డి నేరుగా మంత్రి శ్రీధర్ బాబును కలవడానికి వెళ్లారు. బీఆర్ఎస్ నేతలపై పార్టీ మార్పు ప్రచారాలు విస్తృతంగా జరుగుతున్న సమయంలో ఇలా రహస్యంగా శ్రీధర్ బాబును కలిసేదుకు వెళ్లడంతో ఆయనపైనా పుకార్లు ప్రారంభమయ్యాయి. శ్రీధర్ బాబుతో మాట్లాడుతున్న దృశ్యాలు వెలుగులోకి రావడంతో జీవన్ రెడ్డి కూడా పార్టీ మారేందుకు చర్చలు జరుపుతున్నారన్న ప్రచారం ప్రారంభమయింది. తెలంగాణ సెంటిమెంట్ వేడిలో ఆర్మూరు నుంచి రెండు సార్లు గెలిచిన జీవన్ రెడ్డి గత ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్నారు. దీంతో ఆయన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకమయింది. ఆయన వ్యాపారాలు, రాజకీయాలు కలిసిపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయి. ఆర్మూరులో ఆర్టీసీ స్థలంలో నిర్మించిన మాల్ కు లీజు కట్టకపోడంతో సీజ్ చేశారు. కోర్టుకెళ్లి ఎలాగోలా అనుమతులు తెచ్చుకున్నారు. ఇంకా పలు కబ్జా కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఎర్రవెల్లి దగ్గర భూమి విషయంలో కేసు కూడా నమోదయింది. పరిస్థితులు రాను రాను క్లిష్టంగా మారుతూండటంతో ఆయన కూడా పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ భవిష్యత్ పై పార్టీ నేతలు ఆందోళనలో ఉన్నారు. వచ్చే ఎన్నికల నాటికి సీట్ల సంఖ్య పెరుగుతుందని.. డీలిమిటేషన్‌లో సీట్లు 175 అవుతాయన్న అంచనాల్లో ఉన్నారు. అందుకే సీట్ల సమస్య రాదని ఇప్పుడే పార్టీలో చేరిపోవడం మంచిదని కొంత మంది అనుకుంటున్నారు. ఈ అంశంపై జీవన్ రెడ్డి ఇంకా స్పందించలేదు.

# పులివెందుల చేరుకున్న జగన్

## ఘనంగా స్వాగతించిన స్థానిక నేతలు

కడప, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల బయలుదేరారు. ఆయనకు స్థాకి నేతలు, వైసిపి కార్యాకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పులివెందుల పర్యటనకు వెళ్లగా రాయలసీమ నేతలు వచ్చి స్వాగతం చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారి ఆయన పులివెందులకు వెళ్లారు. అయితే.. వైఎస్ జగన్ నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు విచ్చేశారు. అయితే.. జగన్‌ను కలవడానికి చాలా మంది కార్యకర్తలు ప్రయత్నించగా వ్యక్తిగత సిబ్బంది, సెక్యూరిటీ అడ్డుకుంది. సెక్యూరిటీ ఎందుకిలా తోసేస్తోంది..? అంటూ ఆగ్రహంతో కార్యకర్తలు రగిలిపోయారు. తమను జగన్‌ను చూడటానికి, కనీసం ఇంట్లోకి పంపకుండా సిబ్బంది అడ్డుకున్నట్లు కార్యకర్తలు చెబుతున్నారు. ఈ ఘటనతో జగన్ నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణమే నెలకొంది. రంగంలోకి దిగిన పోలీసులు, జగన్ సిబ్బంది కార్యకర్తలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసారు.

# యూజీసీ నెట్ పరీక్ష పత్రం లీక్

## పాత్ర ఉన్న ఛానళ్లపై టెలిగ్రామ్ చర్యలు

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అదే సమయంలో యూజీసీ నెట్ పరీక్ష రద్దు కావడం వంటి పరిణామాలు దేశంలో కలకలం సృష్టిస్తున్నాయి. ఆ పరీక్ష మంగళవారం జరగ్గా.. దానికి రెండు రోజుల ముందే పరీక్షా పత్రం లీక్ అయిందని, ఆ వెంటనే ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో అమ్మకానికి ఉంచారని సీబీఐ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిపై ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామైన టెలిగ్రాం స్పందించింది. పేపర్ లీక్‌తో ప్రమేయం ఉన్న ఛానెళ్లపై చర్యలు తీసుకున్నట్లు జాతీయమీడియాకు వెల్లడించింది. పరీక్ష పత్రాలకు సంబంధించి అనధికారిక సమాచారాన్ని వ్యాప్తి చేసిన ఛానెళ్లను బ్లాక్ చేసినట్లు టెలిగ్రాం వెల్లడించింది. దేశ చట్టాలకు లోబడి, దర్యాప్తునకు సహకరిస్తున్నామని తెలిపింది. లీకేజీ వ్యవహారంలో ఈ సోషల్ మీడియా సంస్థపైనా విమర్శలు రావడంతో ఈ స్పందన వచ్చింది. దానిలో లీక్ అయిన పేపర్ అసలు పత్రంతో సరిపోలిందని ఇప్పటికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. యూజీసీ నెట్ అవకతవకలపై సీబీఐ దర్యాప్తు చేస్తోన్న సంగతి తెలిసిందే. త్వరలో నెట్ పరీక్ష కొత్త తేదీని ప్రకటిస్తామని తెలిపింది. యూజీసీ నెట్ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు అర్హత సాధించడానికి, పీహెచ్‌డీల్లో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హత సాధించడానికి ఈ పరీక్షను కేంద్రం నిర్వహిస్తోంది.

# ఆర్థిక సవాళ్లను అధిగమించాలంటే కేంద్రం సహకరించాలి

- పోలవరం, అమరావతి నిర్మాణాలకు తోడ్పాటు ఇవ్వాలి
- పారిశ్రామిక రాయితీలు, పారిశ్రమిక కారిడార్ల ఏర్పాటుకు తోడ్పడాలి
- ఆక్వా పార్కులు,టెక్స్ టైల్ పార్కులు, గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు మద్దతు
- ప్రీ బడ్జెట్ సమావేశంలో సమస్యలను ఏకరువు పెట్టిన ఏపి ఆర్థికమంత్రి పయ్యావుల






**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :** విభజన వల్ల వచ్చిన ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి, గడిచిన 5 ఏళ్లలో ఆర్థిక పరమైన తప్పులను సరిదిద్దాడానికి కేంద్ర సహకారం కావాలని కోరానని ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్రానికి ఏం కావాలి అనే దానిపై కేంద్రానికి నివేదిక అందజేశానని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావడానికి సహకారం అందించాలని కోరామన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ నేతృత్వంలో జరిగిన ప్రీ బ్జడెట్, జీఎస్టీ కౌన్సిల్ సమావేశాల్లో పయ్యావుల పాల్గొన్నారు. అమరావతి నిర్మాణానికి సహకారం,వెనుకబడిన జిల్లాల అభివృద్ధి సహకారం ఇవ్వాలని కోరామన్నారు.పారిశ్రామిక రాయితీలు, పారిశ్రమిక కారిడార్ల ఏర్పాటుకు సహకారం ఇవ్వాలని, ఆక్వా పార్కులు,టెక్స్ టైల్ పార్కులు, గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు మద్దతు కావాలని కోరామన్నారు. తిరుపతి వైజాగ్ ఎయిర్ పోర్ట్‌లకు రావాల్సిన రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరామన్నారు. రైల్వే జోన్ ఆపరేషన్‌కు సహకారం ఇవ్వాలన్నారు. రైల్వే జోన్ ఆపరేషన్ కు సహకారం అందించాలన్నారు. గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సహకారమంది చాలన్నారు. కానీ కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటి కోసం కృషి చేస్తామని తెలిపారు. చేనేత వస్త్రాలపై 5 శాతం పన్ను మినహాయింపు కోరినట్లు చెప్పారు. కూరగాయలు, పండ్ల ప్యాకింగ్ కర్టన్లపై పన్ను తగ్గించారని మండిపడ్డారు. ఎరువులపై పన్ను తగ్గింపును జీవోఎంకి రీఫర్ చేశారని చెప్పారు. సమస్యలు తగ్గించేలా చాలా అంశాలపై జీఎస్టీ మండలిలో నిర్ణయాలు జరిగాయని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌తో సంబంధం లేకుండా రాష్ట్ర బ్జడెట్ ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని మంత్రిత్వ శాఖల నుంచి వివరాలు సేకరించి కేంద్ర బడ్జెట్ సన్నాహక సమావేశంలో ప్రస్తావించామని చెప్పారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని నిలబెట్టాలి.పరుగులు పెట్టించాలి అన్నది చంద్రబాబు ఆలోచన అని... అది నమ్మారు కాబట్టే ప్రజలు తమకు అధికారం ఇచ్చారని ఉద్ఘాటించారు. 100 కి 93 శాతం రిజల్ట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడానికి సమయం పడుతుందన్నారు. కొందరు కార్యదర్శుల పదవీకాలం ముగిసిందని చెప్పారు. ప్రజల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసుకోవడానికి ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం...అనుమానం అవసరం లేదని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో స్థూలంగా రాష్ట్రానికున్న అవసరాలు, కేంద్రం నుంచి ఆశిస్తున్న ఆర్థిక సహాయం గురించి ఈ సమావేశంలో ప్రస్తావించినట్లు ఏపీ ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఏపీకి ఏం కావాలో ప్రతిపాదనలు ప్రస్తావించానని మంత్రి తెలిపారు. రాష్ట్ర విభజనతో వచ్చిన ఆర్థిక సమస్యలు, గత ప్రభుత్వ హయాం లో ఆర్థిక నిర్వహణ లోపంతో కలిగిన నష్టాల గురించి ప్రస్తావిం చానన్నారు. రుణాలు సేకరణ నిరంతరం ప్రక్రియ అని.. రుణ సేకరణపై రిజర్వ్ బ్యాంక్‌తో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తుందని పేర్కొన్నారు. మెగా రహదారుల నిర్మాణంలో భాగంగా ఏపీలో పరిశ్రమల కారిడార్లను ఏర్పాటు చేయాలని కోరానన్నారు మంత్రి పయ్యావుల కేశవ్. విభజన చట్టంలో ప్రస్తావించిన రామాయపట్నం ఓడరేవు, 'సమీకృత స్టీల్ ఎలాంట్' నిర్మాణంతో పాటు, 'గ్రేహౌండ్స్' శిక్షణాలయం కోసం ఆర్థిక సహాయం కోరామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు ఇవ్వాలని కోరినట్లు మంత్రి వెల్లడించారు. అమరావతి, వెనుకబడిన జిల్లాలకి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. 5 శాతం జీఎస్టీ పరిధిలో ఉన్న చేనేత రంగాన్ని మినహాయించాలని కోరామన్నారు. 'గ్రీన్ ఎనర్జీ కారిడార్' కు ఏపీకి తోడ్పాటునివ్వాలని కోరినట్లు చెప్పారు. ఆర్థికంగా గాడి తప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టే సామర్థ్యం చంద్రబాబు నాయుడుకు ఉందనే ప్రజలు విశ్వసించి అధికారం అప్పగించారన్నారు. వివాదాలు, చిక్కులు లేని పన్నుల వ్యవస్థ ఉండాలని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

# కేంద్రం పన్నుల వాటా సవరించాలి

- కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలి - సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దు - వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలి - ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలి - నిర్మలా సీతారమన్‌తో సమావేశంలో భట్టి విక్రమార్క ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :** విభజన చట్టంలో కేంద్రం నుంచి విడుదల కావాల్సిన రూ. 2200 కోట్లు ఇంకా విడుదల కాలేదని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. .జీఎస్టీ సమావేశంలో పాల్గొన్న భట్టి రాష్ట్రాలకు పన్ను వెసులుబాటు ఇవ్వాలని కోరామన్నారు. మూలధనం వ్యయాన్ని పెంచి పథకాలు కొనసాగించాలన్నారు. ఆదాయ పంపిణీలో అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. కేంద్ర పన్నులతో రాష్ట్రాల ఆదాయం తగ్గిందని చెప్పారు. కొన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలని కోరారు. సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దన్నారు. స్కిల్ డెవల్ పమెంట్ సెటర్లను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలన్నారు. తెలంగాణకు మరిన్ని నవోదయ పాఠశాలలు పెంచాలన్నారు. మూసీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర సహకారం కోరామన్నారు. ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కోరినట్లు చెప్పారు. రాష్ట్ర సమస్యలపై మరోసారి నిర్మలాసీతారామన్ ను కలుస్తామని వెల్లడించారు. . హైదరాబాద్ గ్లోబల్ సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొగ్గు వేలంపై బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని .. వారి వల్లే బొగ్గు వేలం చట్టం వచ్చిందని చెప్పారు. బొగ్గు వేలం ఆపితే ఇల్లందు, సత్తుపల్లి గనులు ఎందుకు పోయాయని ప్రశ్నించారు. సింగరేణికి నష్టం జరిగేలా తమ సొంత వారికీ గనులు వచ్చేలా బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. అంతర్గత వనరులు సమీకరించుకుని తాము రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ప్రీ బి÷-జడెట్,జీఎస్టీ కౌన్సిల్ సమావేశం శనివారం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిధులు ఉపయోగించుకునే అవకాశం ఇవ్వాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు సమ్మిళిత అభివృద్ధి చేయాలని కోరారు. సెస్, సర్ ఛార్జ్ పన్నులు పది శాతం మించకుండా చేయాలన్నారు. రాష్ట్రాల నికర రుణపరిమితి సీలింగ్ ముందుగానే చెపితే దానికి అనుగుణంగా బ్జడెట్ పెట్టుకుంటామని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద గత ఏడాది తెలంగాణకు 1.4 శాతమే నిధులు వచ్చాయని తెలిపారు. ఉపాధి హామీ నిధులు ఆస్తుల సృష్టి పనులకు వినియోగించేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. మూసి రివర్ ఫ్రంట్‌కు నిధులు కేటాయించాలని కోరామని భట్టి విక్రమార్క అన్నారు.





# రోడ్డు ప్రమాద బాధితుడికి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆపన్న హస్తం

- రక్తస్రావం, తీవ్ర గాయాలతో బాధపడుతున్న క్షతగాత్రుడిని తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు
- అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న బాధితుడు, నిలకడగా అతని ఆరోగ్యం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** రోడ్డు ప్రమాద బాధితుడికి నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఆపద్బాంధవుడిగా నిలిచారు. తన సొంత వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లి.. సకాలంలో అత్యవసర వైద్యం అందే లాగా చేశారు. ప్రస్తుతం ఆ బాధితుడి ఆరోగ్యం నిలకడగా ఉంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా వెంకటగిరి క్రాస్ రోడ్ ఇందిరమ్మ కాలనీకి చెందిన విజయ్(35) వ్యక్తిగత పనిమీద ఖమ్మం నగరానికి వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో అతడు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని మరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో విజయ్ తీవ్రంగా గాయపడ్డాడు. రక్త స్రావం కూడా తీవ్రంగా అయింది. ఆచేతనంగా రోడ్డు మీద పడి ఉన్న అతడిని.. డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చూసి చలించి పోయారు. అదే మార్గం మీదుగా తన వాహనంలో వస్తున్న డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మరో మాట ఆలోచించకుండా విజయ్ ని తన వాహనంలో ఎక్కించుకున్నారు. అక్కడికక్కడ ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి అత్యవసర వైద్య విభాగంలో విజయ్ చికిత్స పొందుతున్నారు. విజయ్ తండ్రి వెంకటేశ్వర్లు భవన నిర్మాణ మేస్త్రి గా పని చేస్తున్నారు. సకాలంలో స్పందించి విజయ్ ప్రాణాన్ని కాపాడిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ను పలువురు నగరవాసులు అభినందించారు.

# పేరును మార్చుకున్నా..విధానం మాత్రం మారలేదు

## తండ్రి ముద్రగడ తీరుపై కూతరు క్రాంతి విమర్శలు

**రాజమహేంద్రవరం,జూన్22 :** 'మా తండ్రి ముద్రగడ పద్మనాభం ఇటీవల తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకున్నారు. ఆయన ఆలోచనా విధానం మాత్రం మార్చుకోకపోవడం ఆందోళనగా ఉంది' అని ఆయన కుమార్తె క్రాంతి.. 'ఎక్స్'లో పేర్కొన్నారు. మాజీ మంత్రి ముద్రగడ ఇటీవల జనసేనాని పవన్ కల్యాణ్‌పై సవాలు విసిరి ఓటమి చెందిన నేపథ్యంలో తన పేరు మార్చుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా క్రాంతి స్పందిస్తూ.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఎప్పుడూ ప్రశ్నించని తన తండ్రికి పవన్‌కల్యాణ్‌ను ప్రశ్నించే అర్హత ఉందా? అని నిలదీశారు. పేరు మార్చుకున్నాక కాపుల గురించి, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురించి ఆయనకు ఎందుకని ప్రశ్నించారు. సమాజానికి ఏం చేయాలో పవన్‌కల్యాణ్‌కు స్పష్టత ఉందని, తన తండ్రికి మాత్రమే లేదని అనిపిస్తోందని అన్నారు. శేష జీవితాన్ని ఇంటికే పరిమితం చేసి విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇస్తున్నానని, మరో దఫా పవన్‌కల్యాణ్‌ను విమర్శిస్తే గట్టిగా ప్రతిఘటిస్తానని క్రాంతి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

### ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా

# జర్నలిస్ట్ జానీ పాషా జన్మదిన వేడుకలు







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం: ఖమ్మం ప్రెస్ క్లబ్ లో టియుడబ్ల్యు టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. గత 25 ఏళ్లుగా ఖమ్మం జిల్లా ప్రజలకు సుపరిచితుడుగా వార్త స్రవంతిలో,కీలకమైన బాధ్యుడిగా వ్యవహరిస్తూ.. ప్రజా సమస్యలు ప్రభుత్వ పథకాలను అక్షరాల రూపంలో లిఖించి నగర ప్రజలతో నిరంతరాయంగా సత్సంబంధాలు కొనసాగిస్తున్న జర్నలిస్ట్ జానిపాషా మరెన్నో బర్త్ డే వేడుకలు జరుపుకోవాలని టి యు డబ్ల్యూ జే టి జే ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతో ఆదినారాయణ చిర్రా రవి లు అన్నారు.. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో జరిగిన వేడుకలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.. వివిధ పత్రికల్లో వివిధ ఛానల్లో పనిచేస్తున్న చిన్న స్ట్రింగర్ రిపోర్టర్ వద్ద నుంచి మొదలుకొని అత్యున్నత ఉన్నత హోదాలలో గల బ్యూరోస్ చీఫ్ స్థాయిల వరకు గల జర్నలిస్టుల బర్డే వేడుకలను తమ యూనియన్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కమిటీ, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీల ఆధ్వర్యంలో బర్త్ డే వేడుకలు ఘనంగా జరుపుకుంటూ యూనియన్ సాంప్రదాయాన్ని కొనసాగిస్తామని ఈసందర్భంగా జర్నలిస్ట్ జానిపాషాకు శుభాకాంక్షలు తెలిపారు..యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్క జర్నలిస్టు సహాయ సహకారాలు అందిస్తూవస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్ట్ సోదరులకు పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఇందులో భాగంగానే ప్రతి ఒక జర్నలిస్టు జాని పాషా పుట్టినరోజు వేడుకలను ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీల ఆధ్వర్యంలో బర్డే వేడుకలను జరుపుకోవడం సంతోష దాయకమని వారన్నారు.. జిల్లా కమిటీ కార్యక్రమాల నిర్వహనలో భాగంగా పిలుపు నిచ్చినా కూడా యూనియన్ అన్ని విభాగాల జర్నలిస్టుల ముఖ్య బాధ్యులు 100% దిగ్విజయంగా పూర్తిచేసి యూనియన్ ఆశయాలను నెరవేర్చడంలో ముందున్నారని తెలిపారు. ఈసందర్భంగా ప్రతి కార్యక్రమానికి సహకరించిన జర్నలిస్టు సోదరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జర్నలిస్టు జానిపాషా మాట్లాడుతూ.. తమ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు ఆకుతోట.ఆదినారాయణ, చిర్రారవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, అమ్మ న్యూస్ ఛానల్ బ్యూరో ఇంఛార్జి ఉపేందర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరుకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యలమందల జగదీష్, అశోక్ ల జిల్లా కమిటీ, నగర కమిటీ, జర్నలిస్టు సోదరుల సహకారం అభినందనీయ మన్నారు.. చిన్న స్టింగర్ వద్ద నుంచి మొదలుకొని బ్యూరో చీఫ్ ల వరకు కూడా వారి యోగక్షేమాలు వారి సమస్యల పట్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట. ఆదినారాయణ, చిర్రారవి లు.. ఎప్పటికప్పుడు జర్నలిస్టుల సమస్యలను. తెలుసుకుంటూ..మా వెన్నంటే వుంటూ..జర్నలిస్టుల అభ్యున్నతికోసం కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నగర కమిటీ ప్రెస్ క్లబ్ కమిటీ ఇతర సీనియర్ జర్ణలిస్టు సోదరులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర వ్యవసాయ విధానం రావాలి !

### పంటల బీమాపై రైతుల్లో చైతన్యం కల్పించాలి

**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :** దేశంలో వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని కుంగదీస్తున్నాయి. నైరుతి వచ్చినా వర్షం చుక్కలేదు. ఎండల తీవ్రతతో పంటలు వేయలేని దుస్థితి నెలకొంది. ప్రాజెక్టుల కింద అక్కడక్కడా పంటలు వేసుకున్నా దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇంకా సాగుబడి సాగడం లేదు. ఏరువాక ప్రారంభం నాటికి వర్షాలు పడాలి. కానీ ఏరువాక పున్నమి వచ్చినా ఇంకా వర్షాభావం కొనసాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అన్నదాతలు ఆకాశంకేసి చూస్తున్నారు. దీనికితోడు సమగ్ర పంటల విధానంపై ఏ ప్రభుత్వం కూడా చర్చించడం లేదు. రైతులు ప్రభుత్వం వైపు ఎదురుచూడకుండా పంటల విధానాలను ప్రవేశ పెట్టాల్సిన పాలకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో పరిస్థితి అనుభవిస్తే కానీ తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది స్పష్టం కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. మోడీ కావచ్చు..రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు కావాచ్చు...వ్యవసాయ విధానం ప్రకటించడం లేదు. ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వారిని ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్తితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్దిపై వారికి సమాచారం ఉండడం లేదు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు,విలయం సంభవించినప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకో వడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పదిశాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్ర స్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడం తోనే బీమాకు దూరమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఖరారయ్యాయి. సీజన్‌కు సంబంధించి బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయనున్నారు. అత్యధికంగా వరి, మొక్కజొన్న , పత్తి, పెసర, మినుము సాగయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. పంట రుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు ఈ బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. రుణాలు పొందని రైతులు నేరుగా బ్యాంకులు, మీసేవ కేంద్రాల ద్వారా బీమా ఏజెన్సీ ప్రతినిధులకు బీమా బీమా ప్రీమియం చెల్లించవచ్చు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి, పత్తి, శనగ తదితర రైతులు నష్టం సంభవించినప్పుడు ఏ విధంగా పరిహారం పొంద వచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామికవేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అందుకు మనకున్న వనరులతో ముందుకు సాగాలి.

# నీట్ రద్దుతో విద్యార్థులకు నష్టం

### - కొందరి వల్ల లక్షలాది మందికి కష్టం

### - విద్యాశాఖ మంత్రి ధర్మేందర ప్రధాన్



**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :** వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ2024 ప్రవేశపరీక్ష దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. పరీక్షకు ముందు రోజే పేపర్ లీకైందంటూ ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. మరోవైపు ఏకంగా 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం అనుమానాలను మరింత బలపరుస్తోంది. పేపర్ లీకైనట్లు ఓ వైపు కేంద్రం పరోక్షంగా అంగీకరిస్తున్నా.. పరీక్షను రద్దుకు మాత్రం ససేమిరా అంటోంది. అసలు నీట్ పరీక్షను రద్దు చేయకపోవడానికి గల కారణాలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వివరించారు. నీట్- యూజీ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజ్ వల్ల కొందరు విద్యార్థులు లాభపడి ఉన్నప్పటికీ.. పరీక్షను రద్దు చేస్తే ఎంతో కష్టపడి చదివి రాసిన లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు. పాసైన వారి కష్టమంతా వృథా అవుతుందని చెప్పారు. 2004, 2015లో ఈ తరహా ఘటనలే చోటు చేసుకున్నాయని, అయితే లీకేజీ వ్యవహారం భారీ ఎత్తున జరగడంతో అప్పట్లో పరీక్షను రద్దు చేసినట్లు గుర్తు చేశారు. అయితే, ఈసారి లీకేజీ కొన్ని సెంటర్లలో మాత్రమే జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయని, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోవైపు నీట్-యూజీ 2024 కౌన్సెలింగ్ ప్రక్రియను వాయిదా వేసేందుకు సుప్రీం కోర్టు కూడా నిరాకరించింది. జులై 6న నిర్వహించాల్సిన కౌన్సిలింగ్‌ను యథాతథంగా కొనసాగించాలని శుక్రవారం ఆదేశించింది. అంతేకాకుండా పేపర్ లీకేజీపై పెనుదుమారం కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో సంస్కరణల కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఏడుగురు సభ్యులుండే ఈ కమిటీకి ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహించనున్నట్లు తెలిపింది.

## పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం జూడాల నిరసన



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కళ్లకు గంతలు కట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు దీపాంకర్ మాట్లాడుతూ.. 'అధికారుల చుట్టూ తిరగకుండా ప్రతి నెలా నిర్దిష్టమైన తేదీకి స్టైఫండ్ ఇవ్వాలని ఎప్పటి నుంచో కోరుతున్నాం. కానీ, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఉస్మానియా ఆసుపత్రి భవనం మూసి వేసి నాలుగేళ్లు అయ్యింది. పక్కనే ఉన్న మరో భవనంలోకి ఆసుపత్రి మార్చారు. విపరీతమైన రద్దీ కారణంగా ఇన్‌ఫెక్షన్ల శాతం పెరుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు.

# సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యం

### వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు




వాషింగ్టన్,జూన్22: సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదాపడిన తర్వాత ఎట్టకేలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగుపెట్టారు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్. ఆమెతో పాటు మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక జూన్ 5న ఐఎస్ఎస్ కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వారి తిరుగు ప్రయాణానికీ సమస్యలు తలెత్తాయి. దీంతో ల్యాండింగ్ వాయిదా పడింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ ఈ రోదసి యాత్ర చేపట్టారు. జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావాల్సి ఉండగా.. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో భూమిపై ల్యాండింగ్‌ను వాయిదా వేశారు. ఆ తర్వాత జూన్ 26న వీరు తిరుగు ప్రయాణం కానున్నట్లు నాసా ప్రకటించగా.. ఇప్పుడు మరోసారి వాయిదా పడింది. కొత్త తేదీని ఇంకా వెల్లడించలేదు. అన్నీ అనుకూలిస్తే జులై 2న వీరి రిటర్న్ జర్నీ ఉండొచ్చని నాసా అంచనా వేస్తోంది. అమెరికా అంతరిక్ష సంస్థ- నాసా వాణిజ్య కార్యక్రమంలో భాగంగా బోయింగ్ సంస్థ రూపొందించిన స్టార్‌లైనర్ ఇది. ఈ వ్యోమనౌకకు ఇదే తొలి మానవసహిత యాత్ర. ప్రయోగం సమయంలోనూ దీనికి పలు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. హీలియం లీకేజీ కారణంగా గైడెన్స్-కంట్రోల్ థ్రస్టర్లలో ఇబ్బందులు ఎదురై వీరి అంతరిక్ష యానం పలుమార్లు వాయిదా పడింది. చివరకు జూన్ 5న ప్రయోగం విజయవంతంగా చేపట్టారు. అయితే, రోదసిలోకి వెళ్లిన తర్వాత కూడా కాస్త ఆలస్యంగా ఐఎస్ఎస్‌తో అనుసంధానం కాగలిగింది. సునీతా విలియమ్స్‌కు ఇది ముచ్చటగా మూడో రోదసి యాత్ర. గతంలో ఆమె 2006, 2012లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్ఎస్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. ఈసారి అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్ చేసిన వీడియో వైరల్ అయ్యింది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు TELTEL12273 తెలుగు దిన పత్రిక

ఆదివారం 23 -06- 2024



# మేడ్చెల్ జ్యువెలరీ షాప్ దోపిడి కేసు

## ▸▸ 24 గంటల్లోనే ఛేదించిన పోలీసులు

## ▸▸ సిసి కెమెరాల ఆధారంగా దొంగల గుర్తింపు

మేడ్చెల్,జూన్22తెలంగాణ ముచ్చట్లు : మేడ్చల్‌లో జ్యువెలరీ షాప్ దోపిడీ కేసును పోలీసులు చేధించారు. 24 గంటల్లోనే నిందితులను మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. జూన్ 20న జగదాంబ జ్యువెలరీ షాప్ లో మాస్క్, బుర్ఖా ధరించి యజమానిని కత్తితో పొడిచి బంగారు ఆభరణాలు దోచుకునే ప్రయత్నం చేసిన సంగతి తెలిసిందే.. షాపు యజమాని ఫిర్యాదుతో సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నారు పోలీసులు. ఈ కేసులో ముగ్గురి భాగస్వామ్యం ఉందని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి అన్నారు. ఈ కేసులో నిందితులు హైదరాబాద్ కు సంబంధించిన వారే. ఈ కేసులో ప్రధాన నిందితులు నజీమ్ అజీజ్ కొటాడియా.. షేక్ సోహెల్.. నిందితులు రాబరికోసం చోరీ చేసిన బైక్‌ను వినియోగించారు. నిందితులు దీన్ని ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ చేశారు. చోరీ చేయడానికి ముందు నిందితులు మూడుసార్లు రెక్కీ నిర్వహించారు. సుమారు పదిచోట్ల రెక్కీ నిర్వహించి మేడ్చల్లో దోపిడీకి యత్నించారు. నిందితులను పట్టుకోవడం కోసం సుమారు 200 సీసీ కెమెరాలు జల్లెడ పట్టాము. బైక్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టినప్పుడు చోరీ చేసిన బైక్ గా గుర్తించాము. ఇటీవల చాధర్ ఘాట్ లో జరిగిన చోరీ నిందితుడు కోటడియా పాత్ర ఉంది. ముందుగా కోటాడియాను అరెస్ట్ చేశాం.. అతని ద్వారా షేక్ సోహెల్ అరెస్ట్ చేశాం. ఇద్దరికీ జైలులో పరిచయం ఏర్పడింది. ఇద్దరు నిందితులకి సహకరించిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని చెప్పారు. జగదాంబ జువెలరీ షాపులోకి మధ్యాహ్నం ఇద్దరు దుండగులు పల్సర్ బైక్ పై వచ్చారు. ఒకరు బుర్ఖా వేసుకోగా మరొకరు హెల్మెట్ పెట్టుకుని వచ్చిగోల్డ్ షాపు ఓనర్ శేషారామ్‌ను నగదు, గోల్డ్ బ్యాగులో వేయమని కత్తితో బెదిరించి పొడిచారు. ఆపై ఆభరణాలను దోచుకుంటుండగా..దొంగలనుంచి తప్పించుకొని నెట్టేసి.. చోర్ చోర్ అంటూ ఓనర్ శేషారామ్ బయటకు పరుగులు తీశారు. దీంతో భయపడిన దొంగలు వచ్చిన బైక్ పైనే పారిపోయారు. ఘటన అంతా సీసీ పుటేజ్ లో రికార్డ్ అయింది. షాప్ ఓనర్ కంప్లయింట్ చేయగా పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, అడిషనల్ ఏసీపీ, మేడ్చల్ సీఐ వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. సీసీ టీవీ ఆధారంగా 24 గంటల్లోనే నిందితులను పట్టుకున్నారు. ఆభరణాల దుకాణ యజమానిని కత్తితో పొడిచి పట్టపగలే దోపిడీకి యత్నించిన ఘటన మేడ్చల్‌లో కలకలం సృష్టించింది.

# పేపర్ లీకేజీలకు ఇక కఠిన చర్యలు

## ▸▸ పేపర్ లీక్ చేస్తే 5నుంచి పదేళ్ల జైలు - కోటి వరకు జరిమానా విధింపు

## ▸▸ అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : దేశంలో వరుస పేపర్ లీకులతో సతమవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్(ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్)యాక్ట్-2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిఫై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందప్రధాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసుబాటు ఉంది. ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే.. వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది. అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడమే కాబట్టి.. ఇలాంటి నేరాలు చేసే వారికి భవిష్యత్ లేకుండా చేసేలా శిక్షలు ఉంటాయి. పరీక్షల నిర్వహణ బాధ్యతలను చేపట్టే సర్వీస్ ప్రొవైడర్ సంస్థలు పేపర్ లీక్ చేసినట్లు తేలితే వాటికి రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునంతా సంస్థ నుంచి రికవర్ చేయాలనే ప్రతిపాదనను కూడా ఈ బిల్లులో పొందుపరిచారు. ఇలాంటి సంస్థపై పరీక్షలు నిర్వహించకుండా నాలుగేళ్ల పాటు బ్యాన్‌ను కూడా విధిస్తారు. పేపర్ లీక్ కేసుల విచారణను డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లేదా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్థాయి కంటే తక్కువ లేని అధికారి నిర్వహించాల్సి ఉంటుంది. దర్యాప్తును ఏదైనా కేంద్ర ఏజెన్సీకి అప్పగించే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ బిల్లులో పేపర్ లీక్‌తో ముడిపడిన 20 రకాల నేరాలు, అక్రమాలకు పాల్పడే వారికి విధించాల్సిన శిక్షల గురించి ప్రస్తావించారు. మాస్ కాపీయింగ్, జవాబు పత్రాలను తారుమారు చేయడం, ఓఎంఆర్ షీట్లను ట్యాంపరింగ్ చేయడం వంటివన్నీ ఈ నేరాల జాబితాలో ఉన్నాయి.

# దాడికి గురైన ఈశ్వరమ్మకు జూపల్లి పరామర్శ

## ▸▸ తోణ సాయంగా 2 లక్షలు అందిస్తామని ప్రకటన

కొల్లాపూర్,జూన్22తెలంగాణ ముచ్చట్లు : కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో దాడికి గురైన చెంచు మహిళ ఈశ్వరమ్మను మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించిన మంత్రి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆమెకు అండగా ఉంటుందని చెప్పారు. తక్షణ సహాయంగా రూ.2 లక్షలు, ప్రభుత్వం తరపున కొంత భూమి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈశ్వరమ్మ పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పిస్తామని తెలిపారు. ఆమెను శారీరకంగా, మానసికంగా హింసించిన వారికి చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏం జరిగిందంటే.. ఈశ్వరమ్మ, భర్త ఈదన్న తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. ఆ భూమిలో వెంకటేశ్ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రం పెట్టుకోగ తన దగ్గరే ఈదన్న, బాధితురాలు ఈశ్వరమ్మ పని చేసేవారు. ఒక రోజు భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఈశ్వరమ్మ తన పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఈశ్వరమ్మ పనికి రావట్లేదని యజమాని వెంకటేష్.. ఈశ్వరమ్మను పుట్టింటి నుండి తీసుకొచ్చి తన దగ్గరే గదిలో బంధించి పాశవికంగా దాడి చేశాడు. ఈశ్వరమ్మను మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి, కర్రలతో తీవ్రంగా కొట్టడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు



పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈశ్వరమ్మను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# ఎపిలో ఛానళ్లపై నిషేధం ఎత్తివేత

## అసెంబ్లీలో ఛానళ్ల ప్రవేశంపై నిషేధం ఎత్తేస్తూ స్పీకర్ ఆదేశాలు

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : అక్రమాలను, అరాచకాలను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి తదితర ఛానళ్లపై గత వైసిపి ప్రభుత్వం విధించిన నిషేధాన్ని.. కొత్త ప్రభుత్వం తొలగించింది.మూడు ఛానల్స్‌పై గత అసెంబ్లీ విధించిన నిషేధాన్ని స్పీకర్ అయ్యన్న పాత్రుడు తొలగించారు. ఇందుకు సంబంధించిన ఫైల్‌పైనే అయ్యన్న తొలి సంతకం చేశారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో పూజలు నిర్వహించిన అయ్యన్నపాత్రుడు సభాపతిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం తొలి సంతకం.. ఆయా ఛానల్స్‌పై విధించిన నిషేధాన్ని తొలగిస్తూ రూపొందించిన ఫైల్‌పై పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో కొన్ని ఛానల్స్‌కి అనుమతి నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను కొట్టేస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తొలి సంతకం చేశారు. ఛానెల్ ప్రతినిధులు సభలోకి రావొద్దనే పిచ్చి నిర్ణయం ఎవరు తీసుకున్నారంటూ అసెంబ్లీ కార్యదర్శిని స్పీకర్ అయ్యన్న నిలదీశారు.

# బీహార్‌లో కూలిన వంతెన

## - తప్పిన ప్రమాదం

పట్నా, తెలంగాణ ముచ్చట్లు : కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న ఓ వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటన బిహార్‌లో శనివారం చోటుచేసుకుంది. అయితే, ఇందులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ వారంలో ఇది రెండో ఘటన కావడం గమనార్హం. బిహార్‌లోని సివాన్ జిల్లాలోని గండక్ కాలువపై ఉన్న వంతెన మహారాజ్‌గంజ్ జిల్లాలోని పటేధి బజార్ మార్కెట్‌ను, దర్భంగాలోని రామ్‌గఢ్ పంచాయతీతో కలుపుతోంది. ఈ వంతెనపై నుంచి ప్రతిరోజూ వందల మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా శనివారం ఉదయం ఇది భారీ శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ వంతెన దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిందని, దీని నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్లే కూలిపోయిందని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వంతెన కుప్పకూలడంతో గండక్ కాలువ మీదుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానికులు పొరుగు గ్రామాలకు వెళ్లడానికి చాలా దూరం ప్రయాణించాల్సి వస్తుందని వాపోయారు. బిహార్‌లోని అరారియా జిల్లాలో బక్రా నదిపై రూ.కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలింది. వారం రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో రెండు వంతెనలు కూలిపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# వేట్లపాలెంలో డయేరియా

## తక్షణ చర్యలకు ఆదేశించిన డిప్యూటి సిఎం

అమరావతి,జూన్22 : తూర్పు గోదావరి జిల్లాలోని సామర్లకోట మండలం వేట్లపాలెంలో డయేరియా ప్రబలింది. ఒకరి మృతి, 25మంది చికిత్స పొందుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కాకినాడ కలెక్టర్‌కు పవన్ కళ్యాణ్ ఫోన్ చేసి చెప్పారు. గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని మంత్రులు కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ నుంచే కాకినాడ అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి సుభాష్ మాట్లాడారు.

# ముగిసిన ఎపి అసెంబ్లీ సమావేశాలు

- రెండోరోజు స్పీకర్‌గా అయ్యన్న ఎంపిక
- మంత్రి లోకేశ్‌తో కేంద్రమంత్రి రామ్మోహన్ భేటీ
- పెండింగ్ విమానాశ్రయాలపై ఇరు నేతల చర్చ

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : రెండ్రోజులపాటు జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారంతో ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన 16వ శాసనసభ సమావేశాలు ముగిశాయి. తొలి రోజు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సహా ఇతర ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. రెండో రోజు స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న పాత్రుడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు ఏపీ సభాధ్యక్షులు గా ఎన్నికైన అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఏపీ అసెంబ్లీని నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. కాగా రెండో రోజు సమావేశాలకు వైసీపీ సభ్యులు దూరంగా ఉన్నారు. ఇకపోతే శనివారం రోజున కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఏపీ అసెంబ్లీకి విచ్చేశారు. అసెంబ్లీ లాబీలో ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కలిశారు. టీడీపీ యువనేతలు ఇరువురు ఆత్మీయ ఆలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కాసేపు మాట్లాడుకున్నారు. రాష్ట్రంలోని పెండింగ్ విమానాశ్రయాలపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడ్ని లోకేష్ ఆరా తీశారు. పెండింగ్ విమానాశ్రయాలను రెండేళ్ల లోపు పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడు బదులిచ్చారు. వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రామ్మోహన్ నాయుడ్ని లోకేష్ కోరారు.

# కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ను కలిసిన

## బి ఎం ఎస్, బీహెచ్ఈఎల్ కార్మిక సంఘం ప్రతినిధులు

భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : బి ఎం ఎస్, బీహెచ్ఈఎల్ కార్మిక సంఘం ప్రతినిధులు, కార్మిక సంఘ నాయకులు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖామంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ను కలిశారు. 12 సంవత్సరాలుగా ఆగి ఉన్న వేతన సవరణ విషయంపై, రా మెటీరియల్ అందుబాటు కోసం ప్లాంట్ని ఎన్ఎండిసి లో లేదా సేయిల్ లో కలిపే విషయం, ఈఎంఐ లోన్ ఇంట్రెస్ట్ లను సంవత్సరం పాటు మారటూర్యం విధించడానికి రిక్వెస్ట్ చేయడం జరిగింది. కేంద్ర మంత్రిమాట్లాడుతూ సమస్యలను పరిష్కారం తీసుకువెళ్తానని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక




# అసెంబ్లీలో శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన బొమ్మిడి నాయకర్

నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు : నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ శాసనసభ్యులుగా తొలి రోజు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బొమ్మిడి నాయకర్ అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనతో ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణం చేయించగా దైవ సాక్షిగా నాయకర్ ప్రమాణం చేశారు. అనంతరం నాయకర్ బుచ్చయ్య చౌదరికి అభివాదం చేయడంతో పాటు అసెంబ్లీ లో కొలువైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ వద్దకు నాయకర్ నేరుగా వెళ్లి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

**వినూత్న రీతిలో నాయకర్ ఎంట్రీ.**

మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన నాయకర్ జనసేన పార్టీ శాసనసభ్యులుగా నరసాపురం నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా మత్స్యకార సాంప్రదాయ వస్త్రధారణ అయినా మనకు చేపల పుట్ట, చేతిలో వల పట్టుకొని మత్స్యకర సాంప్రదాయం ఉట్టిపడే విధంగా అసెంబ్లీకి వెళ్లి అందరి దృష్టిని ఆకర్షించారు.

# జంతు సంరక్షణ ప్రతిఒక్కరి నైతిక బాధ్యత




భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : జంతు సంరక్షణ ప్రతిఒక్కరి నైతిక బాధ్యత అని, జంతువులను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా కే మురళీకృష్ణ అన్నారు. జిల్లా సంక్షేమ సంఘం, జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సిఎస్ఎన్ కళాశాలలో ప్రపంచ జంతు హక్కుల పరిరక్షణ వారోత్సవాలలో భాగంగా కళాశాల కార్యదర్శి చిడే సత్యనారాయణ అధ్యక్షతన సదస్సు ర్యాలీ నిర్వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ జంతువుల సంక్షేమం కోసం ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టం తెచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి పౌరుడూ తప్పక తెలుసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ జంతువులు, పక్షులను, నీటిలో జీవించే జీవులను హింసించినా చట్టప్రకారం జంతు సంక్షేమ బోర్డు శిక్షిస్తుందని, జంతువుల పట్ల జాలి, దయ, కరుణ చూపాలని, ఆహారం, తాగునీరు అందించాలన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక మాత్రలు వేయించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సకుమళ్ళ సత్యనారాయణ, లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, అధ్యపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కమిటీల ప్రక్షాళన అప్పారావు



పెడన, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి ప్రక్షాళనకు దిగింది. ఇందులో భాగంగా పాత కమిటీలు అన్నిటిని రద్దు చేసింది. త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేసేందుకు కాసరత్తు ప్రారంభించింది. అప్పటివరకు పార్టీ వ్యవహారాల బాధ్యులుగా ప్రస్తుతం ఉన్న జిల్లా నగర అధ్యక్షులను కొనసాగించే విధంగా పార్టీ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పిసిసి ప్రధాన కార్యదర్శి రాజా పేరుతో ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఈ నేపధ్యంలో పెడన పట్టణానికి నికి సంబంధించి డాక్టర్ సిహెచ్ వి అప్పారావుకాంగ్రెస్ పార్టీ బాధ్యులుగా కొనసాగుతారు.

# బాలల్లో దేశభక్తి సమైక్యత భావం కనిపించాలి

## - జాతీయ సమైక్యత ర్యాలీని ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ





భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : విద్యార్థి దశ నుంచే బాలల్లో దేశభక్తి సమైక్యత భావం కనిపించాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఏఆర్ కేఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సమైక్యత ర్యాలీని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ ప్రారంభించి మాట్లాడారు. బండా వీర్రాజు ప్రాథమిక పాఠశాల, ఏఆర్ కేఆర్ మున్సిపల్ హైస్కూల్, కేజీఆర్ఎల్ లో ఇంటర్, డిఎన్నార్ లా చేశానని, స్కూల్లో ఎస్పీఎల్ గా ఉన్నానని, జాతీయ సమైక్యత కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. మన భారతదేశం జాతీయ సమైక్యతతోనే నడుస్తుందని, దేశ ప్రధాని మోది స్ఫూర్తితో దేశ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి వర్మ తాత భూపతిరాజు బాపిరాజు స్వతంత్ర్య సమర యోధులని, శ్రీనివాస్ వర్మ చిన్నప్పటి నుంచి విద్యార్థి సంఘ నాయకునిగా విద్యార్థి సమస్యలు తీర్చారని అన్నారు. ఇటువంటి జాతీయ సమైక్యత స్ఫూర్తి కార్యకర్తలతో విద్యార్థుల్లో చైతన్యం కలుగుతుందని అన్నారు. అనంతరం 400 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యయులు ఎవి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, కొండ్రు శ్రీనివాస్, కాగిత సురేంద్ర, అరసవల్లి సుబ్రమణ్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం మరియు లడ్డూ ధరల్లో ఎటువంటి మార్పు లేదు

## - టీటీడీ ధరలను సవరించిందని పలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తవం - టీటీడీ



తిరుమల,తెలంగాణ ముచ్చట్లు : : తిరుమల శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం మరియు రూ. 50 లడ్డూ ప్రసాదం ధరల్లో ఎటువంటి మార్పు లేదని టీటీడీ స్పష్టం చేసింది. పలు సామాజిక మాధ్యమాలలో శ్రీవారి లడ్డు ధరలు, ప్రత్యేక ప్రవేశ దర్శనం ధరలును టీటీడీ సవరించినట్లు వస్తూన్న వార్తలు అవాస్తవమని భక్తులకు తెలియజేయడ మైనది. ప్రత్యేక ప్రవేశ దర్శనం కొరకు దళారులను సంప్రదించొద్దు - భక్తులకు టీటీడీ విజ్ఞప్తి . ఈ రోజు కొన్ని వాట్స్అప్ గ్రూపులలో తిరుమల దర్శనానికి సంబంధించి అధిక ధరలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు పొంద వచ్చునని కొంతమంది వారి ఫోన్ నంబర్లతో కూడిన సమాచారం సర్కులేట్ అవుతున్నది. వాస్తవానికి శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి టీటీడీ వెబ్సైట్ ద్వారానే కాకుండా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన టూరిజం విభాగాలకు కొంత టికెట్ల కేటాయింపు జరిగింది. భక్తులు ఎవరైనా సంబంధిత టూరిజం ద్వారా ఈ టిక్కెట్లను పొందే సౌకర్యం ఉన్నది. టూరిజం ద్వారా రావాలి అనుకొనే భక్తులు, దళారీ ల ద్వారా కాకుండా, నేరు గా, రాష్ట్ర టూరిజం వెబ్సైట్ ద్వారా కూడా దర్శనం ప్యాకేజీ టికెట్స్ పొందే అవకాశం ఉంది. భక్తులు గమనించ గలరు. అయితే కొందరు దళారులు అమాయకులను తాము సదరు టూరిజం వెబ్సైట్ ద్వారా మీకు టిక్కెట్లు బుక్ చేసి ఇస్తామని ఇందుకుగాను ధర ఎక్కువ అవుతుందని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల బుకింగ్ లో అమాయకులైన భక్తులను మోసగిస్తున్న దళారులపై టిటిడి విజిలెన్స్ విభాగము కఠిన చర్యలు తీసుకుంటుందని తెలియజేయడమైనది అంతేకాకుండా ఇటువంటి దళారుల మాటి నమ్మి మోసపోవద్దని భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

# ఎనీ టైం ఎనీ ప్లేస్ మీ వెంటే మేము ఉంటాం



విస్సన్నపేట, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో వైసీపీ పార్టీ ఓటమితో వైసిపి అభిమానుల కుటుంబాలపై కొందరు అత్యుత్సాహంతో దాడులు చేస్తున్నారని మండల వైసీపీ అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలచే ఎన్నుకున్న ప్రజాస్వామ్య దేశంలో ఒకరిపై ఒకరు దాడులు చేయటం దురదృష్టక అని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ప్రతి వైసిపి కార్యకర్త వెంట తాముంటామని భరోసా ఇచ్చారు. మండలంలోని 11 గ్రామాల పరిధిలో ఒక కమిటీ ఏర్పాటు చేస్తూ 20 29 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసేందుకు ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. వైసీపీ రథసారధి వైఎస్ జగన్మోహన రెడ్డి ఇవ్వగలిగిన హామీలనే మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగింది అన్నారు. మండల ప్రజా పరిషత్ లో అవకతవకలు జరిగాయని చెప్పే విషయంలో వాస్తవాలు నిజనిర్ధారణ కమిటీ ద్వారా బయటికి వస్తాయన్నారు.



# శ్రీబాలత్రిపుర సుందరిదేవి ఆలయంలో లక్ష్మి గణపతి హోమం

భీమవరంతెలంగాణ ముచ్చట్లు : పౌర్ణమి సందర్భంగా భీమవరం మెంటేవారితోటలోని శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లక్ష్మి గణపతి హోమాలు నిర్వహించారు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో బొలిశెట్టి వీర వెంకట నాగేశ్వరరావు, రంగమాంబ దంపతులచే ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి కుంకుమ పూజలు, పంచామృతాలతో అభిషేకాలను వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వేదమంత్రాలతో పూజ చేసి వివిధ రకాల పుష్పాలతో ఆలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణంలో సంప్రదాయ బద్దంగా లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులుఅమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బావ పై కత్తి తో దాడికి తెగబడిన బామర్దులు

## చెల్లెల భర్త పై కత్తి తో దాడి!!!



మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : శనివారం ఆదర్శనగర్ రోల్డ్ గోల్డ్ వ్యాపారం చేస్తు నివాసం ఉంటున్నాడు సయ్యద్ అబ్దుల్లా. రాత్రి తన భార్యతో జరిగిన చిన్న గొడవ చిలికి చిలికి గాలి వానలా మారి కత్తితో దాడికి తెగబడిన సంఘటన సంచలనంగా మారింది. సయ్యద్ అబ్దుల్లా భార్య అన్నకి ఇటీవల బాబు పుట్టటంతో మేనల్లుడు నీ చూడటానికి ఆస్పత్రికి పంపమని భర్త ను అడిగింది. దానికి తన భర్త అంగీకరించకపోవడంతో పుట్టింటి వాళ్ల కు ఫోన్ చేసి చెప్పింది భార్య. పుట్టింటికి పంపించడం లేదని అన్నలతో చెప్పినందుకు ఆగ్రహించిన భర్త సయ్యద్ అబ్దుల్లా తన భార్యను మందలించాడు. కొన్ని రోజులుగా తన చెల్లెలిని వేదిస్తున్న బావపై కోపద్రకులైన బావమర్దులు శుక్రవారం రాత్రి 11 గంటలకు సమయంలో సయ్యద్ అబ్దుల్లాపై కత్తితో దాడి దిగారు తీవ్రంగా గాయపరచారు. అబ్దుల్లా ను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మచిలీపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అయోధ్య విగ్రహప్రతిష్ఠాపన పూజారి

## ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ కన్నుమూత

వారణాసి,తెలంగాణ ముచ్చట్లు : అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుకకు ప్రధాన పూజారిగా వ్యవహరించిన ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ (86) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శనివారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కాశీలో పేరొందిన పండితుల్లో ఒకరిగా గుర్తింపుపొందిన లక్ష్మీకాంత్ స్వస్థలం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా. అయితే, ఆయన కుటుంబం తరతరాలుగా కాశీలోనే నివసిస్తోంది. మణికర్ణిక ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. లక్ష్మీకాంత్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేశారు. ఆయన్ను దేశంలోని గొప్ప పండితుల్లో ఒకరిగా పేర్కొన్న ప్రధాని మోదీ.. కాశీ విశ్వనాథ్ ధామ్, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సంస్కృత భాషకు, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు.

# సినిమా న్యూస్



## అభిమానం పేరుతో అభిమానులు సైకోలుగా!




హత్య కేసులో అరెస్ట్ అయిన కన్నడ నటుడు దర్శన్ తప్పు చేస్తే గనుక తప్పకుండా కఠిన శిక్ష పడాలంటూ నటి రమ్యనంబీసన్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో దర్శన్ అభిమానులు రమ్యపై సోషల్ మీడియా వేదకిగా ఎటకింగ్ దిగారు. పెద్ద ఎత్తున అమెని ట్రోల్స్ చేసారు. బూతులు తిట్టారు. రకరకాల అసభ్య కామెంట్లతో వేదించారు. తాజాగా వాటిపై రమ్య స్పందించింది. హత్య కేసులో ఉన్న వ్యక్తికి సహకరించే సమాజంలో మనం ఉన్నామా? ఇలా ఉన్నందుకు సిగ్గుగా అనిపించలేదా? సెలబ్రిటీ అయితే సాధారణ ప్రజల్ని కొట్టి చంపాలా? సెలబ్రిటీ అయితే మీలాంటి వాళ్లను రెచ్చగొట్టాలా? అసలైన హీరోయిజం అంటే ఇలాగే ఉంటుందా? మీరంతా నిజమైన అభిమానులే అయితే రోజు ఎన్నో సమస్యలొస్తున్నాయి? వాటి గురించి ఎందుకు మాట్లాడటం లేదు? చేతిలో నే ఫోన్ ఉంది? నిజాన్ని నిర్భయంగా మాట్లాడే మీలాంటి వాళ్లు అంతా అలాంటి పనులు చేయగల సమర్థులేనని నేను నమ్ముతున్నా? అని చెడామడా చెడుగుడు అడేసింది. ఇలాంటి కేసుల విషయంలో ఎలాంటి రాజకీయ పార్టీకి తలొగ్గకుండా పనిచేస్తారని పోలీసుల్ని ప్రజలంతా నమ్ముతున్నారు. ఇంతవరకూ అలాగే పనిచేసారు. అందుకు వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు. మాజీ నిర్మాత యాద్యురప్ప, మాజీ ఎంపీ ప్రజ్వల రేవణ్ణ,సూరజ్ రేవణ్ణ వంటి ప్రముఖులు కొన్ని కేసుల్లో ఆరోపణలు ఎదుర్కుంటున్నారు. వీళ్లందర్నీ కూడా జోడీస్తూ రమ్య ఆ వ్యాఖ్యలు చేసారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. రమ్య అభిమానులు, మద్దతుదారులంతా ఆమె వ్యాఖ్యలతో ఏకీభవిస్తూ పోస్టులు పెడుతున్నారు. పెద్ద ఎత్తున ఆమెకి మద్దతు లభిస్తుంది.

## నిద్ర పట్టక..జైలు గదిలో పచార్లు!



రేణుకాస్వామి హత్య కేసులో ఏ1గా పవిత్ర గౌడ్ అభియోగం ఎదుర్కోంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కేసులో 15 మందికి పైగా అరెస్ట్ అవ్వగా, పవిత్ర గౌడ్ ప్రధాన నిందుతారిలిగా ఉంది. గురువారమే పవిత్రని పరప్పన అగ్రహారం కారాగారానికి తరలించారు. ఆమెకి ఖైదీ నెంబర్ -6024ని అధికారులు కేటాయించారు. మరి జైలులో ఆమె జీవితం ఎలా ఉంది? నాలుగు గోడల చిన్న గదిలో ఎలాంటి అనుభవానికి లోనవుతుంది? అంటే ఆమె తీవ్ర మనో, మానసిక వేదనకి గురవుతున్నట్లు కనిపిస్తుంది. రాత్రి పూట నిద్రపోవడం లేదు. పడుకున్నా కళ్లు మూతలు పడకపోవడంతో లేచి ఆ చిన్న గదిలోనే పచార్లు చేసారు. శుక్రవారం తెల్లవారు జామున ఐదు గంటలకే లేచి పరిసరాల్లో వాకింగ్ చేసారు. ఆపై టిఫిన్ చేసి, కాఫీ తీసుకున్నారు. పవిత్రతో పాటు మరో తొమ్మిది మందిని ఏసీఎంఎం న్యాయస్థానం 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి అప్పగిం చింది. విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న పవిత్ర కారాగారంలో ఒంటరిగా మారింది. ఇంకా ఈ కేసులో ఎన్నో కొత్త విషయాలు కూడా వెలుగులోకి వస్తోన్న సంగతి తెలిసిందే. కన్నడ నటుడు దర్శన్ కేసులో ఏ 2 గా ఉన్నాడు. ఆయన భార్య విజయలక్ష్మి కి కూడా ఈ హత్య గురించి తెలియడంతో ఆమెకి కూడా పోలీసులు నోటీసులు ఇచ్చి విచారిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ కేసు గాక అటవీశాఖ కూడా భార్యా భర్తలిద్దరిపై మరో కేసు కూడా ఫైల్ చేసింది. రేణుకాస్వామి హత్య కేసులో ఇప్పటివరకూ 17 మందిని అరెస్ట్ చేసారు. 28 ప్రదేశాల్లో మహజరు చేసిన అధికారులు 139కి పైగా సాక్ష్యాలను సేకరించారు. ఈ సంఘటనతో నేరుగా సంబంధం లేకపోయినా నిందుతలకు కొందరు సహాయపడేందుకు ప్రయత్నించారు. సాక్ష్యాధారాలను నాశనం చేసేందుకు రసహ్యసంగా సహకరించారని అధికారులు అలా ఎవరెవర్ని సహకరించింది తెలుసుకునేందుకు నటుడు దర్శన్ తో పాటు మరో ముగ్గుర్ని తీవ్రంగా విచారిస్తున్నారు.

## తప్పలేదు... పేరు మార్చుకోవాల్సి వచ్చింది!





మేజర్-గూడాచారి లాంటి చిత్రాలతో పాన్ ఇండియా స్టార్ గా ఆవిర్భవించాడు అడివి శేష్. ప్రభాస్, చరణ్, ఎన్టీఆర్ తర్వాత యువహీరోల్లో శేష్ పేరు పాన్ ఇండియా రేసులో వినిపించడం ఆషామాషీ కాదు. అయితే అసలు తన పేరు శేష్ కాదు అనేది ఎందరికి తెలుసు?

అతడు తన పేరును స్కూల్ డేస్ లోనే మార్చుకున్నాడు. అమెరికాలో చదువుకున్న శేష్ పేరు రిజిస్టర్‌లో అడివి సన్నీ చంద్ర అని ఉండేది. అయితే అప్పటికే పాపులరైన శృంగార నటి సన్నీ లియోన్ పేరుతో సమానంగా సౌండింగ్ ఉండటంతో తనని అలా పిలుస్తూ స్నేహితులు ఆటపట్టించేవారట. "నన్ను 'సన్నీ లియోన్' అని పిలిచేవారు.. కేవలం ఒకేలా పేర్లు ఉన్నందున.." అని శేష్ వెల్లడించాడు. దాంతో తన పేరును మార్చుకోవాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించాడు. అడివి శేష్ కర్మ సినిమాతో టాలీవుడ్ లో డైరెక్టర్ కం హీరోగా అడుగుపెట్టాడు. కెరీర్ ఆరంగేట్రమే ప్రతిభావంతుడిగా నిరూపించుకున్నాడు. పవన్ కల్యాణ్ పంజాలోను నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలో నటించి మెప్పించాడు. ఆ తర్వాత సోలో హీరోగా తనను తాను మలుచుకున్న తీరు, నేడు పాన్ ఇండియన్ స్టార్ గా ఆవిర్భవించేందుకు చేసిన హార్డ్ వర్క్‌ని అస్సలు మర్చిపోలేం. అయితే సన్నీలియోన్ అనే పిలుపు తనను ఇబ్బంది పెడుతోంది గనుక తన పేరును మార్చుకున్నాడు. ఈ మార్పు నిజంగానే అతడికి కలిసొచ్చిందని చెప్పాలి. సన్నీ చంద్ర అలియాస్ అడివి శేష్ ఇప్పుడు ఏలుతున్నాడు. అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా సన్నీలియోన్ గురించి యువతరానికి బాగా తెలుసు. అప్పట్లో అమెరికాలో సన్నీ డిలైట్ అనే ఆరెంజ్ డ్రింక్ ఉండేదట. దానివల్ల కూడా పేరు మార్చుకుంటే మంచిదని శేష్ భావించాడని కూడా తెలుస్తోంది. గజదొంగగా శేష్ శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్'పై భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రం యాక్షన్ డ్రామా కథాంశంతో తెరకెక్కుతోంది. ఇది ఇద్దరు మాజీ దొంగలు అయిన ప్రేమ జంట చుట్టూ తిరిగే కథాంశం. సాహసోపేతమైన దోపిడీల కోసం బలవంతంగా ఆ ఇద్దరినీ కలుపుతారట. ఆ తర్వాత ఏం జరిగిందన్నది తెరపై చూపిస్తున్నారు. శేష్, శ్రుతి హాసన్ ఈ చిత్రంలో గజదొంగలుగా కనిపించనున్నారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి డియో - శేష్ జోడీ కథ - స్క్రీన్ ప్లేను రూపొందించారు. నిశ్శబ్ద భారతదేశంలోని సుదూరంగా ఉన్న ప్రాంతాలు.. అక్కడ గ్రామాలు.. పట్టణాలలో తిరిగే పాత్రలతో సినిమా చాలా ప్రత్యేకంగా ఉంటుందని శేష్ చెప్పారు.

## ఆండ్రియో సూపర్ హాట్ థై షో!



ఆండ్రియో జర్మేనియా టెంప్టింగ్ సెగలు గురించి చెప్పాల్సిన పనిలేదు. హాట్ ఫోటోలతో కాకలు రేపి కవ్విస్తుంది. ఈ మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ చెన్నై సోయగాలందరికంటా యమా స్పీడ్. తనకంటూ ప్రత్యేకమైన ఐడెంటీటినే క్రియేట్ చేసుకుంది. తన మార్క్ ఎలివేషన్స్ తో మతులు చెడగొడుతుంది. బికినీ అయినా టూపీసులైనా..బీచ్ అయినా...పూల్ సైడ్ అయినా మంటలు పుట్టించాల్సిందే. తాజాగా అమ్మడు నిప్పులు కుంపటిలో సూపర్ హాట్ థై షో ట్రీట్ షురూ చేసింది. ఇదిగో ఇక్కడిలా ఓవైపు తీవ్రమైన ఎండ దంచి కొడుతుంది. కింద బండరాయి మీద కూర్చుని నవ్వుతూ ఫోజులిచ్చింది. అమ్మడు జీన్స్ దుస్తుల్లో మరింత అందంగా కనిపిస్తుంది. వేడిమిని తట్టుకునేలా కళ్లకు సన్ గ్లాసెస్ ధరించింది. వెనుక వైపుగా చూసి నవ్వుతూ కెమెరాకి ఫోజులిచ్చింది. ఇదంతా ఒక వైపు..మరోవైపు తనలో సిసలైన వేడిని సైతం అంతే అందంగా ప్రొజెక్ట్ చేసింది. హిప్ నుంచి కాలి పాదం వరకూ స్కిన్ షోని ఓ రేంజ్ లో హైలైట్ చేసింది. అందులోనూ మండే వేడికి ఆ థైస్ కి సురుక్కుమన్నాదా? లేదా? అన్నది తెలియదు గానీ...ఆండ్రియో లోని థై బ్యూటీకి కుర్రాళ్ల గుండె మాత్రం జివ్వుమంది. అమ్మడు వెకేషన్ లో భాగంగా ఇలా జంగిల్ అద్వాల్ని ఆస్వాదిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఆండ్రియో థై షో ట్రీట్ నెట్టింట చర్చకు దారి తీసింది. ఎవరి స్టైల్లో వారు కామెంట్లు గుప్పిస్తున్నారు. ఒక కోలీవుడ్ లో ఆండ్రియో జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంత మంది భామలొచ్చినా పోటీతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు ఉండనే ఉంటున్నాయి. ఆ రకంగా అమ్మడు ఓ బ్రాండ్ గా ముద్ర వేసుకుంది. తన కోసమంటూ కొన్ని పాత్రల్ని దర్శకులే క్రియేట్ చేసేలా ఐడెంటిటీ వేసేసింది. ఈ మధ్య మళ్లీ లైవ్ పెర్ఫార్మెన్స్ లు కూడా మొదలు పెట్టింది. వాటి ద్వారానూ బాగానే సంపాదిస్తుంది.



## కల్కి 2898ఏడీ ఈ పొరపాటు ప్రభావం చూపదు కదా?

గత కొన్నేళ్లుగా తెలుగు సినిమా స్టాండర్డ్స్ పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్ లతో మూవీస్ చేయడంతో మేకర్స్ కూడా విజువల్ స్పెక్టక్యులర్ అనిపించుకునే కథలని తెరపై ఆవిష్కరించడానికి రెడీ అవుతున్నారు. విఎఫ్ఎక్స్ కిప్రాధాన్యత ఇస్తున్నారు. యాక్షన్ సీక్వెన్స్ తో పాటు మిగిలిన కథని కూడా ఒక ఫిక్షనల్ ప్రపంచంలో రీక్రియేట్ చేస్తున్నారు. దానికోసం అవుట్ డోర్ షూటింగ్స్ కి వెళ్లకుండా ఇన్ డోర్ లోనే సెట్స్ వేసి వారికి కావాల్సిన లొకేషన్స్ కి క్రియేట్ చేసుకుంటున్నారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com